తెలుగు దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శనివారం | 20 | జనవరి | 2024 | పేజీలు : 10



## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో పని చేద్దాం

ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రజలు సైతం భాగస్వాములు కావాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2లో



## ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి

స్పెషల్ క్యాంపెయిన్లు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

2లో




# మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుందాం

పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 19 (మేజర్ న్యూస్): మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవడం మన బాధ్యత అని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఆధ్యకళ మ్యూజియం ఆధ్వర్యములో జానపద, గిరిజన కళలు- సంస్కృతి - అధ్యయనం పరిరక్షణ అంశం పై సద్దస్సు నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మిగతా 2లో..




# గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 19, మేజర్ న్యూస్ : అధికారులు సమన్వయంతో పని చేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26వ తేది ఉదయం పోలీస్ పేరేడ్ గ్రౌం డ్స్ ఆవరణలో జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలలో జాతీయ పతాకాన్ని మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సు డీజిల్ ట్యాంకర్ ఢీ

డీజిల్ ట్యాంకర్ బోల్తా

బస్సులో ప్రయాణిస్తున్న పదిమందికి స్వల్ప గాయాలు

వాటర్ ట్యాంకర్ తో మంటలు చెలరేగకుండా జాగ్రత్తలు తీసుకున్న సీఐ రవిరాజు

ఆత్మకూరు జనవరి 19,(సూర్య న్యూస్): ఆర్టీసీ బస్సు డీజిల్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన ఆత్మకూరు మండలం నీరుకుల్లా క్రాస్ రోడ్ వంతెన వద్ద శుక్రవారం మధ్యాహ్నం 1గంటకు జరిగింది. స్థానిక సీఐ రవిరాజు తెలిపిన వివరాల ప్రకారం ములుగు నుండి హనుమకొండ కు వస్తున్న ఆర్టీసీ వరంగల్ రెండవ డిపోకు చెందిన టీఎస్ 03 జెడ్ 0308 బస్సును , హనుమకొండ నుండి ములుగు వైపు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ ఏపీ 16 టిడి 8611 వాహనమును మిగతా 2లో..







## మన సంస్కృతి సాంప్రదాయాలను

# కాపాడుకుందాం



మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను మన పూర్వీకుల వాడకంలో ఉపయోగించిన వస్తువులను మన భవిష్యత్తు తరాలకు చూపించడం కోసం మ్యూజియం ఏర్పాటు చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం సద్దస్సులో పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదును వేగవంతం చేయాలి



జనగామ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య : రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాపై జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. సుహాసిని లతో తెలంగాణ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వికాస్ రాజ్ ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. 22 జనవరి – ఓటర్ల నమోదు ప్రారంభం ఫిబ్రవరి 6 – ముగింపుఫిబ్రవరి 24 – మార్చ్ 14 వరకు డ్రాఫ్ట్ జాబితా పూర్తిమార్చ్ 29 – తుది ఓటర్ జాబితా సిద్ధం ఏప్రిల్ 4 – తుది ఓటర్ల జాబితా ప్రకటనజిల్లా కలెక్టర్ సి హెచ్.శివలింగయ్య మాట్లాడారు. స్పెషల్ క్యాంపెయిన్ లు నిర్వహించాలని ఆర్డీవో లను ఆదేశించారు. సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు బీఎల్ఓలను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. డూప్లికేట్ ఓటర్లను, ఒకే దగ్గర ఉండే కుటుంబ ఓట్లను తొలగించాలన్నారు. పోలీస్ స్టేషన్లు 2 కి.మీల పరిధి కంటే ఎక్కువ మించొద్దన్నరు. ఫార్మ్ 6, 7, 8 పై వచ్చే కంప్లైంట్స్ అన్ని వేగంగా పూర్తి కావాలన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ఫార్మ్ లను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళి కృష్ణ, ఘనపూర్ స్టేషన్ ఆర్డీవో రామమూర్తి, కలెక్టర్ ఏవో రవీందర్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఐవో రాంప్రసాద్, ఈడీఎం దుర్గా రావు, డీఏవో వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను

# జయప్రదం చేయాలి




మొదటి పేజీ తరువాయి..

ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం ఉంటుందని తెలిపారు. పోలీస్ శాఖ సమన్వ యంతో బ్యారికేడింగ్, పార్కింగ్, వేదిక ఏర్పాటుతో పాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవెలింగ్ చేయవలసిందిగా ఆర్ అండ్‌బి అధికారులను ఆదేశించారు. వేదికను పలు రంగు పూలతో అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్‌లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడవలసిందిగా విద్యుత్ అధికారులను ఆదేశిం చారు. పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని , మైదానంలో వాటరింగ్ చేయాలని సూచిం చారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై కలెక్టర్ సందేశం రూపొందించవ లసిందిగా డిపిఆర్ఓను ఆదేశించారు.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల చే దేశభక్తి ని పెంపొందించే సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించాలని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం అహ్వాన పత్రిక ను ముద్రించి అతిధులను, స్వాతంత్ర్య సమరయోధులను అహ్వానించి సన్మాన కార్యక్ర మాలు ఏర్పాటు చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అంబులెన్స్ ను సిద్దం గా ఉంచాలని, అగ్నిమాపక వాహనాలు సిద్దంగా ఉంచాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను , యువతను సమీకరించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా. మహేందర్జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిపిఓ జగదీశ్వర్ , డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబ శివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు డీజిల్ ట్యాంకర్ ఢీ




మొదటి పేజీ తరువాయి..

డ్రైవర్ రామంచ ప్రశాంత్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడుపుకుంటూ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు దీంతో ఆర్టీసీడ్రైవర్ ముందు అద్దం పూర్తిగా ధ్వంసం అయింది, బస్సులో ప్రయాణిస్తున్న పదిమందికి స్వల్ప గాయాలు అయ్యాయని వారిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించమన్నారు,





కాగా డీజిల్ ట్యాంకర్ అతివేగంగా ఉండడం చేత రోడ్డు పక్కన బొల్తా పడింది అందులో పూర్తి డిజల్ తో నింపబడి ఉంది. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని తన సిబ్బందితో వాటర్ ట్యాంకర్ తీసుకొని వెళ్లి మంటలు చెలరేగకుండా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు, ఆర్టీసీ బస్ కండక్టర్ దొడ్డ సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవిరాజు తెలిపారు.



## గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న

# ఎక్స్ గ్రేషియాను వెంటనే చెల్లించాలి



### నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మోకు దెబ్బ బృందం

నల్లబెల్లి మేజర్ న్యూస్ సూర్య:గత ఆరు నెలలుగా గీతా కార్మికులు గాయపడి మృతి చెందిన వారికి ఎక్స్ గ్రేషియాను వెంటనే చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం 2024 సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టగా ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ కు నూతనచైర్మన్ కమిటీని నియమించాలని గీతా కార్పొరేషన్ కు 500 కోట్ల రూపాయలు బడ్జెట్లో ప్రవేశపెట్టి గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించాలని అదేవిధంగా గతంలో ప్రకటించిన విధంగా గీతా కార్మికులకు ఆదునూతన సేఫ్టీ మోకులు కేటాయించాలని వృత్తిలో భాగంగా చనిపోయిన కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ను ప్రభుత్వం అందించి ఆదుకోవాలని పై హామీలు అమలు చేయని యెడల రాష్ట్ర ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా గీతా కార్మికుల నిరసన తప్పదని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, తడుక అశోక్ గౌడ్, సట్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చిక రవీందర్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఏరుకొండ సదానందం గౌడ్, ముఖ్య సలహాదారుడు సుద్దాల ఆనందం గౌడ్, నాయకులు సట్ల రమేష్ గౌడ్, పెరుమాండ్ల రాములు గౌడ్, పులి చక్రపాణి గౌడ్, కక్కెర్ల రమేష్ గౌడ్, అంబాల రాజ్ గౌడ్,అనిల్ గౌడ్, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, అమీనాబాద్ సొసైటీ మాజీ సీఈవో ఎల్లయ్యల తల్లి కొమురమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహం పై చెన్నారావుపేట రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బాల్నె వెంకన్నలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట అమీనాబాద్ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహ మరి రవి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్ను నరేష్, సొసైటీ డైరెక్టర్ ముస్కు ఐలయ్య, సీనియర్ నాయకులు గుండెబోయిన బిక్షపతి, బుర్రి యాదగిరి, ఎర్ర రాజకుమార్, శీలం సాంబయ్య, ఎర్ర రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### లింగగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర

## ఆదాయం రూ.2 లక్షల 621

### హుండి లెక్కింపును నిర్వహించిన దేవస్థానం కమిటీ సభ్యులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర హుండి లెక్కింపును శుక్రవారం నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మూడు రోజుల పాటు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర కొనసాగింది. జాతరలో భక్తులు స్వామి వారికి కానుకలుగా సమర్పించిన హుండిని లెక్కించారు. రూ.2 రెండు లక్షల ఆరు వందల ఇరవై ఒక్క రూపాయి ఆదాయం వచ్చినట్లు గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, ఉప సర్పంచ్ బూరుగు రాజశేఖర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పులి శోభన్, సూరిపల్లి సొసైటీ డైరెక్టర్ మల్లం సాగర్, చీకటి వెంకటేశ్వర్లు, మల్లం వేణు ముదిరాజ్ కుల సంఘం చైర్మన్ సాధబోయిన రాజు, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాకం వేణు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాకం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి నరసింహా రావు, గ్రామ కుల సంఘ పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు వాటర్ బాటిల్స్ బహూకరణ



కేసముద్రం, జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం కేసముద్రం పాఠశాల ఉపాధ్యాయులు వనపర్తి అశోక్ తన కుమార్తె భవాని జన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అందరికి వాటర్ బాటిల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు అశోక్ తన కుమార్తె జన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు శ్రీనివాస్, ఓమ సంతోష్,రాజ్ కుమార్,సరిత పాల్గొన్నారు.

## గణేష్ జన్మదినం సందర్భంగా నిరుపేదలకు బట్టలు, దుప్పట్ల పంపిణీ

**యువతకు స్ఫూర్తి గణేష్**

**పీడీఎస్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్, విజయ**



కేసముద్రం, జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ కు చెందిన బాధావత్ గణేష్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం పీడీఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్,విజయ ఆధ్వర్యంలో యాచకులకు,పేదవారికి, వికలాంగుల కు దుప్పట్లు, బట్టలు,పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ, వెంకటేష్ మాట్లాడుతూ...నేటి యువత పుట్టినరోజులను అల్లరి, ఆటపాటలు, చెడు అలవాట్లకు బానిసలు అవుతూ చెడు మార్గంలో నడుస్తూ వృధా ఖర్చులు పెడుతున్నారని, అలా కాకుండా ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లిరోజులలో తమకు తోచినంత నిరుపేదలకు సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు.ఈ రీతిగా సేవ చేసేందుకు సహాయ, సహకారాలు అందజేసిన బాదావత్ గణేష్ యువతకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొంటూ, గణేష్ దీర్ఘాయువుతో సమాజంలో యువతకు ఆదర్శంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ నజ్జు, హర్ఫత్,బనిశెట్టి సత్యనారాయణ,హరి , గఫార్,సారంగం పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ

**దాతలు పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ దంపతులు**



ఆత్మకూర్ : జనవరి 19, (సూర్య న్యూస్): టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల పౌష్టికాహారాన్ని టీబి మిత్ర కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్ మండల కేంద్రంలో శుక్రవారం దాతలు పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రజిని రవీందర్ గౌడ్ లు చేతుల మీదుగా అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ టిబి ముక్తభారత్ కార్యక్రమంఆత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఏరు కొండ రజిని రవీందర్ గౌడ్ న్యూట్రిషన్ కిట్లను వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీవీ ల్యాబ్ టెక్నీషియన్ సూపర్వైజర్ వంగాల రాజేంద్రప్రసాద్, ఎంఎల్ హెచ్ పి వైద్యులు నరసింహారావు నరసమ్మ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసకావద్దు

### అక్రమ దందాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఒక్క సిసి కెమెరా వంద పోలీసులతో సమానం



**ఎస్ ఐ. కే, ప్రసాద్**

మహాదేవపూర్, జనవరి 19,మేజర్ న్యూస్ సూర్య: యువత మత్తు పదార్థాల కు అలవాటు పడి తమ జీవితాలను కోల్పోవద్దని మహాదేవపూర్ ఎస్ ఐ కే ప్రసాద్ అన్నారు, శుక్రవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో యువత చెడు వ్యసనాల భారిన పడకుండా దూరంగా ఉండాలని అలాగే యువత ముఖ్యంగా చదువు,విజ్ఞానం వైపు ద్రుష్టి సారించాలని సూచించారు. మారకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలకు తమ బంగారు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు, విద్యార్థి దశనుండే తమ జీవిత లక్ష్యాలను ఎంచుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు,మత్తు పదార్థాలైన గంజాయి, పొగాకు గుట్కా, అంబర్,మొదలైన వాటికీ దూరంగా వుండేటట్లు పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని సూచించారు, మధ్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు వుంటాయని హెచ్చరించారు,మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులు సూచించారు.మత్తు కు అలవాటు బారిన పడిన యువత తమ జీవితాలను నాశనం చేసే మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలను ఎస్ ఐ ప్రసాద్ కోరారు.మండలంలో ఇల్లీగల్ దందాలకు పాల్పడితే చట్టప్రకారం కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి.గుడుంబా, అక్రమంగా మద్యం, ఇసుక కలప రవాణా, ప్రజా పంపిణీ చేసే బియ్యం తదితర వాటిపై అక్రమంగా దందాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు, బహిరంగ ప్రదేశాల్లో మధ్యం సేవించిన జూదం ఆడినా చట్టరీత్యా చర్యలు వుంటాయని తెలిపారు.గ్రామాలల్లో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు, గోదావరీ పరివాహక ప్రాంతాల్లో పోలీస్ పహారా ఉంటుందని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, సిసి కెమెరాల వల్ల నేరాల నియంత్రణలో చాలా ఉపయోగంగా పనిచేస్తాయని ఎస్ ఐ ప్రసాద్ అన్నారు. ఒక్క సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులు ఎలాంటి పైరవులు లేకుండా నేరుగా తమను కలవాలని అన్నారు.

## టిఎస్,టిటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షులుగా భద్రు నాయక్,ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ నాయక్



బయ్యారం జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం స్థానిక రంగాపురం యు,పి,ఎస్ పాఠశాల లో వేదికగా జిల్లా టిఎస్, టిటిఎఫ్, నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎం. భద్రు



నాయక్,ప్రధాన కార్యదర్శిగా జి. భాస్కర్ నాయక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే గౌరవ అధ్యక్షులుగా ధర్మనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిచ్చనాయక్, ఉపాధ్యక్షులుగా రవీందర్ నాయక్, భోజ్య నాయక్, జిల్లా కార్యదర్శులుగా నాగేశ్వరరావు ,రామా, వెంకన్న, శంకర్,జిల్లా కౌన్సిలర్ గా బోడ భాస్కర్, శ్రీను,మహిళా ఉపాధ్యక్షులు గా తారాబాయి కోశాధికారిగా మూడు బాలాజీ జిల్లా ఐటీడీఏ శాఖ కార్యదర్శి గా జె. కిషన్ ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు పరిశీలికులుగా టీఎస్,టిటిఎఫ్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శివ నాయక్, మరియు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సభ్యులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రం లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న మన సమస్యలపై మాట్లాడారు. ఎ సమస్యలు ఎదురైనా, అందరూ సంఘటితంగా పోరాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# మీడియా సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



తాడ్వాయి జనవరి 19 మెజర్ న్యూస్ సూర్య: శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి టి.టి. డి. కళ్యాణ మండపంలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మీడియా కవరేజీ నిమిత్తం ఏర్పాటు చేయ నున్న మీడియా సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జా తర కీర్తి ప్రతిష్టలు నలుమూలలా తెలియజే యడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుం దని, కవరేజ్ కు వచ్చే జర్నలిస్ట్ లకు ఎప్పటి కప్పుడు వార్తలు పంపుట లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సదుపాయాల తో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేసు ్తన్నామని, భవనంలో చేయవలసిన మరమ్మ తు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ వెంకయ్య , డిపిఆర్ఓ రఫీక్, ఐటీడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు,ఐటీడిఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవు

### అవకాశవాదులను నమ్మకద్రోహులను చేర్చుకునే సమస్య లేదు

### ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం

### కాంగ్రెస్ పార్టీ మండల, మరియు పట్టణ అధ్యక్షులు





బయ్యారం జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారం మండలంలో కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు లేవని ఇలాంటి దుష్ప్రచారాలు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని వారన్నారు.అలాంటిది ఏదైనా ఉంటే స్వయంగా ముఖ్య మంత్రి ప్రకటన చేస్తారని తెలియజేశారు.. గతంలోనే టీపీసీసీ అధ్యక్షులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గత పది సంవత్సరాల నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తులతో తోనే పని చేయించు కోవాలని అంతే తప్ప కొత్తగా ఎవరిని పార్టీలోకి చేర్చుకునేది లేదని స్పష్టం చేశారు. కాబట్టి గత దషాబ్ద కాలం నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీయే ప్రాణంగా తెలంగాణ రాష్ట్రం లో అధికారమే లక్ష్యం గా ఆర్థికంగా, మానసికంగా, నష్ట పోయిన కార్యకర్తలకు న్యాయం చేయాలని లక్ష్యంతో టీపీసీసీ అధ్యక్షులు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింధి అని ఇందిరమ్మ రాజ్యం తోనే ప్రజలకు మేలు జరుగుతుంది అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం తో ఓట్లు వేసి గెలిపించారని వారి నమ్మకాలను వమ్ము చేయకుండా నిరుపేద ప్రజలకు సంక్షేమ పదకాలు చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అందుబాటులో వుండాలని కోరారు.

# అభివృద్ధి పనుల ప్రణాళికలపై గ్రామాలలో గ్రామసభలు



### చెన్నారావుపేట ఎంపీడీవో ఈగల భారతి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రణాళి కల పై గ్రామసభలను నిర్వహించారు. శుక్రవారం మండలంలోని ఖాదర్ పేట, గొల్లపల్లి, సూర్యాపేట తండా, గొల్లభామ తండా గ్రామాలలో ఎంపీడీవో ఈగల భారతి, అమీనాబాద్, పత్తి నాయక్ తండ, తోపనగడ్డ తండా, కంది గడ్డ తండా గ్రామాలలో మండల పరిషత్ సూపరిండెంట్ గడ్డం దయాకర్, పుల్లయ్య బోడు తండా, 16 చింతల తండా, బోడ మాణిక్యం తండా, చెరువు కొమ్ము తండా గ్రామాలలో మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ధర్మ తండా, అమృతండా, పాపయ్యపేట, భోజేర్వు గ్రామాలలో ఉపాధి హామీ ఏపీవో అరుణలు గ్రామసభలను నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్, బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ ల పై చర్చించారు. అలాగే అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు అభివృద్ధి ప్రణాళికల పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అమీనాబాద్ గ్రామంలో సబ్ సెంటర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పత్తి నాయక్ తండాలో సబ్ సెంటర్ నూతనంగా మంజూరు చేసి నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈటీడీఎస్ టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సు

### జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. సుహాసిని, ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ టీ. మహేంద్ర

జనగామ ప్రతినిధి జనవరి 19మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లాకేంద్రం లో డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులకు ఆదాయ పన్ను శాఖ ఆధ్వ ర్యంలో కలెక్టరేట్లోని ఆడిటోరియంలో ఈ- టీడిఎస్ ఫైలింగ్, టాక్స్ చెల్లింపులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆదాయ పన్ను చెల్లింపుల విషయంలో అధికారులు కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇన్కమ్ టాక్స్ జాయింట్ కమిషనర్ టీ. మహేం ద్ర అన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదాయ పన్నుల చెల్లింపు, త్రైమాసిక, వార్షిక రిటరన్స్ దాఖలుపై కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖ జిల్లా





ఇంఛార్జి అధికారి మాధవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అధికారులు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం అధికారులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. టీడీఎస్ క్వార్టర్లీ స్టేట్మెంట్స్ సమయానికి ఫైల్ చేయాలని సూచించారు. లేదంటే 200 రూపాయలు పెనాల్టీ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీవో పి.నరసింహ రెడ్డి, ఏటీవో రాజేంద్ర కుమార్, ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ గీత, ఎస్టీవో కె . శ్రీనివాస్, వీరేందర్, జిల్లాలోని అన్ని శాఖల డీడీవోలతో పాటు ట్రెజరరీ, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ గురుకులం పాఠశాలను ఏటురూ నాగారంలోనే నిర్వహించాలి



### నేతకాని సంఘం జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు

ఏటూరు నాగారం జనవరి 19మేజర్ న్యూస్ (సూర్య): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఏటూర్ నాగారం కి వెంటనే తరలించాలిని ఎస్సీ నేతకని హక్కుల పోరాట సమితి ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు అన్నారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నేతకని హక్కుల పరిరక్షణ సమితి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షుడు జాడి రాంబాబు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం ఏటూర్ నాగారం స్థానిక మండల కేంద్రానికి మంజూరైన ఎస్సీ గురుకుల పాఠశాల నేటి వరకు కూడా ఏటురూ నాగారొకి కేంద్రంగా తరగతులు నిర్వహించకపోవడం. చాలా బాధాకరమన్నా రు. కొంతకాలం మల్లంపల్లిలో నిర్వాహణ చేపట్టి. దళిత ప్రజాసంఘాల డిమాండ్ మేరకు. కొంతకాలం మంగపేట కేంద్రానికి తరలించి నిర్వహణ చేపట్టి. మరల మల్లం పెల్లి కి తరలించడం జరిగిందన్నారు. గత కొన్ని సంవ త్సరాల క్రితమే ఎస్సీ గురుకులం పాఠశాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగింది. ఏళ్లు గడుస్తున్న దళితుల విద్యా వ్యవస్థ పై వివక్ష చూపుతూ. నిర్మాణం చేపట్టకపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇక్కడ నిర్వహించినప్పుడు పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చాలా సౌకర్యవంతంగా ఉండటం జరిగింది ఎప్పుడైతే ఇక్కడినుండి మల్లంపల్లి తరలించడం జరిగినదో పిల్లలకు అక్కడి వాతావరణం బాగా లేకపోవడం చుట్టూ ప్రహరీ లేకపోవడం మైనింగ్ ఏరియా కావటం వలన అక్కడి గాలి వాతావరణం పిల్లలకు పడక చాలా ఇబ్బందులకు గురై హాస్టల్ నుండి చాలామంది విద్యార్థులు వెళ్లిపోతున్నారు ఇక్కడి నుండి గురుకుల పాఠశాలను కొందరు కావాలని తరలించడం జరిగినదని మల్లంపల్లి ప్రస్తుతం ఉన్న హాస్టల్లో కిటికీలు లేకుండా తలుపులు లేకుండా బాత్రూం లెట్ రూమ్ సౌకర్యం కూడా పూర్తి అద్వాన స్థితిలో ఉండటం వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురై చాలా రకాల వ్యాధులకు గురవుతున్నారు వీటన్నింటిని గుర్తించి కలెక్టర్ ఆర్ సి ఓ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా గుర్తించి వెంటనే ఏటూరు నాగారం తరలించవలసిందిగా నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు తెలియజేయడం జరిగింది ఏటురూ నాగారం మండల కేంద్రంలో నేతకాని హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు అందరూ హాజరై ఈ గురుకుల పాఠశాలను అట్టి సమస్యలను గుర్తించి అక్కడినుండి మళ్లీ ఏటూరునాగారం తీసుకువచ్చి విద్యార్థుల బాధలను వారి బంగారు భవిష్యత్తుకు సహకరించాలని ప్రభుత్వానికి. సంబంధిత అధికారులకు నేతకాని కుల సంఘం నాయకులు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దిగొండ కాంతారావు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు దుర్గం లక్ష్మీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పూసల నరసింహారావు, భీం సైనిక దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, నేతకాని సంఘం జిల్లా నాయకులు కొండగొర్ల రాజేష్, చిలుమల రాంబాబు, కుమ్మరి రాంబాబు, కొండ గొర్ల శ్రీనివాస్, గాందేర్ల నరసింహారావు, ఎప్పుడు అను పంచతంత్రం పాగ నాగరాజు,సునారికాని బైరేస్ పాల్గొన్నారు.



# మేడారంలో పారిశుద్ధ్యం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి జనవరి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ మేడారంలోని జంపన్న వాగు ప్రాంతాలలోని పారిశుద్ధ్య పనులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. జాతర సమ యం దగ్గర పడుతున్న తరుణంలో మేడారం జాతరకు ముందస్తుగా మొక్కులు చెల్లించే భక్తుల సంఖ్య పెరుగుతుందని జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో భక్తులు పుణ్య స్నానాలను ఆచరిస్తారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు నిరంతరం మరుగుదొడ్లు,మూత్ర శాలలు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎప్పటి కప్పుడు పరిశుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఐ టి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి, జెర్రిపోతుల రంగనకు ఎలాంటి సంబంధం లేదు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ప్రకటన



సీరోల్ జనవరి 19: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా సీరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్థానిక మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి అసెంబ్లీ ఎన్నికలు వారం రోజులు ఉన్నటువంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన డాక్టర్ రామచంద్రనాయక్ ఓడిపోవాలని తెరాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ తో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీ ఓడిపోవాలని ప్రచారం చేసి పోలింగ్ బూత్ ఏజెంట్ గా ఉండి,టిఆర్ఎస్ కౌంటింగ్ ఏజెంట్గా ఉండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత నాది కాంగ్రెస్ పార్టీ అంటూ వచ్చినటువంటి రంగన్నకు మా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని. ఇదంతా ప్రజలను మభ్య పెట్టడానికి రంగన్న ఆడుతున్న నాటకం,రంగన్న కు మాకు ఎలాంటి సంబంధం లేదని ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకొనే వ్యక్తి కి కాంగ్రెస్ పార్టీలో స్థానం ఉండదు అటువంటి వారి చేరికలు ఉండవని . ఆయనను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో బహిష్కరించిందని మీడియా ప్రకటనలో సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి తెలియజేశారు

## గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర

### చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ లాల్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలం లోని గొల్లభామ తండ, గొల్లపల్లి గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ పథకాలను గ్రామీణ ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో భారత సంకల్ప యాత్ర రథంతో ప్రదర్శన సభలను నిర్వహించడం జరిగింది.రెండు గ్రామాల సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చెన్నారావుపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మోహన్ లాల్ మాట్లాడారు. సామాజిక బాధ్యత కింద బ్యాంకులు అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ పథకాలు, రుణాలు, సబ్సిడీ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఎంపీడీవో భారతి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు తెలుసుకుని లబ్ధి పొందినప్పుడే గ్రామీణ భారతం అభివృద్ధిలోకి వస్తుందని ప్రజలు అవగాహనను పెంచుకొని విధి విధానాలను అనుసరించి కేంద్ర ప్రభుత్వ సేవలను, సబ్సిడీ పథకాలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ మండలంలో మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ లో భాగంగా వడ్డీ రాయితీ రుణాలు, పుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు, సబ్సిడీ రుణాలు, వ్యవసాయదారుల యాంత్రిక పనిముట్లకు రైతుల ఫెడరేషన్లకు సహాయ సహకారాలు అమలవుతున్నవని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పోటీపడి లబ్ధి పొందినప్పుడే గ్రామీణ పేదరికం తగ్గుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాంత్రిక వ్యవసాయంలో డ్రోన్ వినియోగం, లాభాలు, తెలియజేస్తూ దాని పనితీరును రైతులకు చూపించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ కోఆర్డినేటర్ కళ్యాణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, సీసీ శ్రీలత, అంగన్వాడీ కార్యకర్త సుగుణ, ఏఎన్ఎం రాధిక, వివోఏ లు శారద, ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# మహ జాతరలో ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాప్స్ సమ్మేళనం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తాడ్వాయి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతర లో ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్ , హ్యాండీక్రాప్స్ సమ్మేళం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం కేంద్ర పర్యాటక, సంస్కృతి అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ డెవలప్మెంట్ అరుణ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి మేడారం లోని ట్రైబల్ మ్యూజియం,హరిత హోటల్ ను సందర్శించారు. మేడారంలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ట్రైబల్ ఆర్ట్, హ్యాండ్లూమ్స్ , హ్యాండీక్రాప్స్ సమ్మేళం చేసి వాటి ప్రదర్శన చేయడం జరుగుతుందని టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అరుణ్ తెలిపారు. జాతర సమయంలో దేశవ్యాప్తంగా 20 మంది ట్రైబల్ కళాకారులు సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి వాటిని అమ్మకాలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు. సెంట్రల్ టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో థీమ్ ఫెవిలియం ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిలో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన సాంప్రదాయ సంస్కృతుల కళాఖండాలను ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ మేడారం జాతరలో ఏర్పాటు చేయబోయే గిరిజన కళాకృత సమ్మేళనానికి అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే గిరిజన కళాకారుల కోసం అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అనంతరం టెక్స్టైల్స్ మంత్రి



శాఖ డైరెక్టర్ అరుణ్ వనదేవతలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎండోమెంట్ నిర్వహణ అధికారి రాజేందర్, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంతరావు, డిపిఓ వెంకయ్య,ఐ టి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





## పరకాల మైనారిటీ బాలుర గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ




ఆత్మకూర్ జనవరి 19( సూర్య న్యూస్): హనుమకొండ జిల్లా దామెర మండలం లోని ఒగ్లాపూర్ లో సైలాని బాబా దర్గా సమీపంలో ఎస్ బీ ఐ టీ ప్రాంగణం లో నిర్వహిస్తున్న పరకాల మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత ఒక ప్రకటన లో కోరారు. ఐదో తరగతి లో మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యా ర్థులు, ఆరు నుండి ఎనిమిదవ తరగతి వరకు కేవలం మైనారిటీలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం సీ ఈ సీ, ఎం ఈ సీ గ్రూప్ లో అడ్మిషన్ లకు మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 6 వరకు http://tmreis.telangana.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు




కేసముద్రం,జనవరి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవాకార్యక్రమాలు అభినందనీయమని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వరరావు అన్నారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో శుక్రవారం హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ దాతగా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మార్కెట్ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 19 రోజులుగా అన్నదానం చేయడం గొప్ప విషయమని అన్నారు. స్వీకర్త సంతృప్తి చెంది ఇక తనకు చాలు అనేది ఒక్క అన్నదానం లోనే అని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బెజ్జం ప్రేమ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కటకం చంద్రశేఖర్,పాస్ట్ జడ్ సీ యర్నం శ్రీరాములు, కోశాధికారి శామకూరి నర్సయ్య,చింతా కరుణాకర్, లక్కాకుల సత్యనారాయణ, తాళ్ళపల్లి రాజు, కొడకండ్ల ప్రభాకర్, మారం సమ్మి రెడ్డి, మడిపెద్ది వెంకటేష్, దడువాయి సంఘం నాయకులు ఎర్రంశెట్టి అశోక్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# శానిటేషన్ విధానాల అధ్యయనానికి నగరానికి జపాన్ బృందం

### మేయర్ తో భేటీ అయిన జపాన్ ప్రతినిధి బృందం

### నగరం లో చేపట్టి అమలుచేస్తున్న శానిటేషన్ విధానాలను వివరించిన మేయర్

### బృంద సభ్యులను సత్కరించిన మేయర్

వరంగల్ జిల్లా ప్రతినిధి 19 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహా నగరం లో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయనానికి జపాన్ కు చెందిన ద్వి సభ్య బృందం శుక్రవారం నగరం లో పర్యటించింది.కార్యక్రమం లో భాగం గా బల్దియా ప్రధాన కార్యాలయం లో నగర మేయర్ గుండు సుధారాణి ని బృంద సభ్యులు కలిశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ లో అమలు చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్దతులను తెలియజేస్తూ జపాన్ శానిటేషన్ కౌన్సిల్ అసోసియేషన్ నుండి ఇద్దరు సభ్యుల బృందం నగరం లో పర్యటించడం జరిగిందని, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్( ఏ డి బి)వారు అందజేసిన అసైన్మెంట్ ను అధ్యయనం చేయడానికి బృంద సభ్యులు నగరానికి రావడం జరిగిందని, ఇందులో భాగం గా జీ డబ్ల్యు ఎం సి నిర్వహిస్తున్న మల శుద్ధి నిర్వహణ (ఎఫ్ ఎస్ టి పి) ల అధ్యయనం లో భాగం గా అమ్మవారి పేట లో గల కేంద్రాన్ని సందర్శించి ప్లాంట్ ట్రీట్మెంట్ ల సామర్థ్యం ఎంత? నిర్వహణ చేసేవారు,విధి విధానాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, ఉత్పత్తి అయ్యే సహా ఉత్పన్నాలు గురించి వివరించామని, అంత్య ఉత్పన్నాల వినియోగం వంటి అంశాలను అధ్యయనం చేయడానికి నగరానికి చేరుకోవడం జరిగిందని తెలిపారు. అమ్మవారిపేటలో మరో 150 ఎం ఎల్ డి ఎఫెస్టిపి త్వరలో వినియోగంలోకి వస్తుందని మేయర్ తెలుపగా ఇట్టి నేపద్యం లో బల్దియాలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును బృందం ప్రశంసిస్తు హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్ ఎస్ టి పి ల నిర్వహణ లో స్వయం సహాయక మహిళా బృందాలను భాగస్వామ్యం చేయడం, బంకా బయో వారిచే నిర్వహించే ట్రీట్ మెంట్ విధానం, మండించి మలాన్ని మెన్యూర్ (ఎరువు)గా మార్చే ప్రక్రియ ను గురించి, హౌజ్ హోలడ్స్ డి స్లడ్జింగ్ పద్దతు లను వివరిస్తూ ప్రక్రియ లో భాగం గా సిబ్బంది, పి పి ఈ కిట్ల వినియోగం, మనుషుల ద్వారా కాకుండా యంత్రాల ద్వారా సెప్టిక్ టాంక్ లను శుభ్రపరచడం, సిబ్బంది ఆరోగ్య సంరక్షణ కు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు, పారిశుధ్య సిబ్బంది, ఆరోగ్యం పట్ల బల్దియా తీసుకుంటున్న చర్యలు మేయర్ వారికి తెలియజేశారు.14420 టోల్ ఫ్రీ నంబర్ గురించి నగరవాసుల్లో చైతన్యం కల్పించ ప్రతి 3 సం.ల కొకసారి సెప్టిక్ ట్యాంక్ లను క్లీనింగ్ చేయిస్తున్నట్లు మేయర్





తెలిపారు.జిడబ్ల్యూ ఎంసీ అనుసరిస్తున్న విధానాలను క్షేత్ర స్థాయి లో అధ్యయనం చేసిన బృందం ప్రత్యేకం గా అభినందించారు. నగరం ఒక లెర్నింగ్ ప్లాట్ ఫాం (నేర్చుకుని వేదిక) లా ఉందని కితాబిచ్చారు.పర్యటనలో భాగంగా జపాన్ బృందం అమ్మవారిపేటలో మల శుద్దీకరణ కేంద్రం తో పాటు ఎం జీ ఎం లో నిర్వహిస్తున్న ఎస్ టి పి కేంద్రాన్ని పరిశీలించింది.అనంతరం జపాన్ బృంద సభ్యులను మేయర్ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఇట్టి కార్యక్రమం లో ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ప్రాజెక్ట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కత్సుయోషి సుడో, ఇంటర్నేషనల్ ఎఫైర్స్ మేనేజర్ డా. పైర్రే ఫ్లేమండ్ తో పాటు అస్కి ప్రతినిధి డా.రాజ్ మోహన్ రెడ్డి,సభ్యులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## విధులకు హాజరు కాని ఎంఈఓపై చర్యలు తీసుకోవాలి

### పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థుల ఇబ్బందులు

### జిల్లా ఎస్ ఎఫ్ ఐ కార్యదర్శి రాజ్ కుమార్

మహాదేవపూర్. జనవరి 19. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల విద్యాధికారి తమ విధులకు హాజరుకాకపోవడం పట్ల అయనపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కుమార్ ఒక ప్రకటనలో కోరారు. మండలంలోప్రభుత్వపాఠశాలలో పర్యవేక్షణ చేయాల్సిన అధికారి తన విధులకు హాజరుకాకపోవడంతో విద్యావ్యవస్థ కుంటుబడిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.విద్యార్థులు కనీసం మౌలిక సదుపాయాలపై ఎంఈఓ కు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగా ఉండకపోవడం వల్ల విద్యార్థులు భోజనం కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్రాగునీరు లేక బయటకు వెళ్లి తాగే పరిస్థితి నెలకున్నదని వివరించారు. మండల కేంద్రంలో బాలికల, బాలుర పాఠశాలలో బాత్రూం సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ఎంఈఓ ఆఫీస్ కు వచ్చిన తరుణంలో కనీసం ఒక్కరోజు కూడా విధులకు హాజరు కాని పరిస్థితి నెలకున్నదన్నారు. విద్యార్థులందరికీ మెనూ ప్రకారం భోజనం అందించాలని డిమాండ్ చేశారు.విద్యా వ్యవస్థ ను పటిష్టం చేయాల్సిన అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఎం ఈ ఓ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులనుఆయన కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోమాస నరేష్. పాల్గొన్నారు.

## పథకాల అమల్లో మహిళా కమిటీలు ముందుండాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి

జనగామ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కేంద్రం లోని డిసిసి కార్యాలయంలో బడికే ఇందిరాఅధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నీలం పద్మ, జనగామ నియోజకవర్గం ఇంచార్జి పుష్ప రెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు మరింత ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అమలుపరిచే పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా మహిళ కమిటీ పని చేయాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ కమిటీ వల్ల ప్రతి ఇంటికి ప్రతి మహిళకి న్యాయంగా అన్ని పథకాలు అందే విధంగా చూడాలని అన్నారు.అతి త్వరలో ప్రతి గ్రామంలో మరియు మండలాలలో మహిళా కాంగ్రెస్ కమిటీలు అన్ని పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ వంగాల కల్యాణి, సుంకరి నిర్మల,పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార ,జనగామ



మండల అధ్యక్షురాలు కాముని జయలక్ష్మి, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షురాలు పేర్ని ఉష, లింగాల గణపురం మండల అధ్యక్షురాలు బుట్రెడ్డి శ్రీలత రెడ్డి , దేవరుప్పుల మండల అధ్యక్షురాలు బాగాల మాలతి రెడ్డి, పాలకుర్తి మండల మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మనమ్మ ,స్టేషన్ ఘున్పూరం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత జ్యోత్స్న తిరువాయిపాలెం ఆండాలు గాడి పల్లి సక్కుబాయి చెన్నూరి విజయలక్ష్మి, ఎండి మున్ని బేగం , ప్రమీల, కూకట్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.




## దళితుడిని కొట్టినందుకు ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు

కాటారం, జనవరి 19, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం జాదరాపేట గ్రామపంచాయతీ పరిధిలోని రఘు పల్లి గ్రామానికి చెందిన గోమాస పోషమల్లు అనే దళితుడిపై ఈనెల 12 తేదీన అదే గ్రామానికి చెందిన ముగ్గురు రెడ్డి గాండ్ల కులానికి చెందిన వ్యక్తులు పోచ మల్లు పై గొడ్డలితో తల పైన నరికిన విషయంలో శుక్రవారం పోలీసులు ఎస్సీ ,ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఇట్టి కేసులోని సాక్షాలను విచారించి, దర్యాప్తు చేసిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి నిందితులైన వేన్నపురెడ్డి దామోదర్ రెడ్డి, వేమునూరి వెంకన్న, వేమునూరి అరుణ్ కుమార్ అను నిందితులను అరెస్టు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# అమ్మవారిపేటలో జరిగే జాతరకు ఏర్పాట్లు చేయండి



## జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా

## అమ్మవారిపేట ఎఫ్ఎస్ టి పి నిర్మాణ పనుల పరిశీలన

## అక్రమంగా నిర్మాణాలను, ప్రహరీ గోడలను తొలగించండి


వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): వచ్చే ఫిబ్రవరి 20 నఅమ్మవారిపేటలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులకు సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజవాన్ బాషా అధికారులను ఆదేశించారు.అమ్మవారిపేటలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ ప్రాంతాన్ని ఆయన శుక్రవారం పరిశీలించి, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కనీస సౌకర్యాలైన మంచినీటి సరఫరా, లైటింగ్, అంతర్గత రహదారి మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా అమ్మవారిపేటలో కొనసాగుతున్న 150 ఎంఎల్ డి, ఎఫ్ఎస్ టి పి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, సివిల్ పనులు పూర్తయినాయని, యంత్రాలు బిగించి త్వరితంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం గ్రేటర్ వరంగల్ పరిధిలోని బాలసముద్రం, రాంనగర్, కిషన్ పుర, అలంకార్, యాదవ నగర్, రెడ్డి కాలనీ, విద్యానగర్, వికాస్ నగర్, భవాని నగర్, వడ్డేపల్లి, ఎక్సైజ్ కాలనీ, టీచర్స్ కాలనీ,



ప్రకాష్ రెడ్డి పేట, తదితర ప్రాంతాల్లో అనధారికంగా, అక్రమంగా నిర్మాణాలను ప్రహరీ గోడలను పరిశీలించి తక్షణమే తొలగించాల్సిందిగా పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈఈ సంజయ్ కుమార్, ఏసీపీ శ్రీనివాస్ రావు, డీఈ సంతోష్ బాబు, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం తాడిచెర్లలో తీవ్రమైన కుక్కల బెడద

మలహర్ రావు19, మేజర్ న్యూస్,( సూర్య): వీధిలో గ్రామ సింహాలు విచ్చల విడిగా సంచరిస్తూ కనపడిన వారిపై విరుచుకుపడుతున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తున్న.. వీధి కుక్కలు దారిన నడిచే వారిపై విచక్షణ రహితంగా దాడి చేస్తున్నాయి మలహరావు మండలం మేజర్ గ్రామపంచాయతి అయిన తాడిచెర్లలో, వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రి పడితే చాలు ఏ కుక్క ఎవరిని కరుస్తుందో తెలియదు బైకులపై వెళుతున్న వారిపై సైతం దాడికి పాల్పడుతున్నాయి. అమాయక పసిపిల్లలు ఆదమరచి బయటకు వెళ్లారా ఇక అంతే. అందుకుగాను తాడిచర్ల గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడు ఇందారపు విష్ణువర్ధన్ వయస్సు 19 పై శుక్రవారం మధ్యాహ్నం వీధి కుక్కలు వీరవిహారం చేస్తూ దాడి చేసి కరిచాయి. ఆ యొక్క మానసిక వికలాంగుడు లబోదిబో అని అరుచుకుంటూ ఇంటికి వెళ్ళగా రక్తం మరకలతో కనిపించాడు. వస్త్రాలు తియ్యగా వెనకాల తొడకు కాట్లు కనిపించాయి.. గతంలో కూడా ఇదే విధంగా ఇంట్లో నిద్రిస్తున్న ఇందారపు దుర్గమ్మ పై అతి క్రూరంగా విచక్షణ రహితంగా దాడి చేసి నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి వెళ్లి చేతి కండలు పీకాయి. కుక్క కాటు మందు కోసం దగ్గర్లో ఉన్న తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం కి వెళ్ళగా ఐదు డోసులు వేసుకోవాలని, దాడి తీవ్రత ఎక్కువగా ఉండడంతో... దానికి సంబంధించిన ఇంజక్షన్ తమ ఆసుపత్రిలో లేదని భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించగా ఇక్కడ కూడా కుక్క కాటు మందు దొరకదు ఎంజీఎం వరంగల్ కి వెళ్ళాలి అని అక్కడ ఉన్న డాక్టర్లు తెలియజేయడంతో, దారి ఖర్చులు లేకపోవడంతో.. మెడలో ఉన్న బంగారం అమ్ముకొని వరంగల్ ఆసుపత్రి ఎంజీఎం కు వెళ్లగా... దానికి సంబంధించిన ఇంజక్షన్ దొరకడంతో ఊపిరి పీల్చుకున్నట్లు వారు తెలిపారు. ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేసిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా తమపై జరుగుతున్న దాడులను అర్థం చేసుకొని అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల గ్రామ ప్రజలు కోరుతున్నారు.







## పెండింగ్ దరఖాస్తుల

# పరిశీలన పూర్తి చేస్తాం

## జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 19, మేజర్ న్యూస్(సూర్య): ఓటర్ జాబితాలో పెండింగ్ దరఖాస్తుల పరిశీలన చేపట్టామని, త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ నివేదించారు.శుక్రవారం ఐ డి ఓ సి లోని వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుండి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ ఎలక్షన్ కమిషనర్లు లోకేష్ కుమార్ సర్ఫరాజులతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటర్ల జాబితా పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాలో జిల్లాలో ఉన్న పెండింగ్ లో ఉన్న 4336 దరఖాస్తులను తక్షణం పరిశీలన చేపట్టి పరిష్కరిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శింపజేసి పరిష్కారం చేపడతామన్నారు.అలాగే జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి బహుమతులు అందచేస్తామన్నారు.ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజు మాట్లాడుతూ అత్యధికంగా ఓటు హక్కు ఉపయోగించు కున్న వృద్ధులను ఘనంగా సన్మానించుకోవాలని అదే విధంగా యువ ఓటర్లకు ఏపిక్ కార్డులు అందజేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డీవోలు అలివేలు నరసింహారావు డిఆర్డిఏ పిడి సన్యాసయ్య పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 2022- 23 వర్షాకాలం ధ్యాన్యం

# లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



జనగామ ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ సూర్య: జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాయిలర్, రా రైస్ మిల్లర్లు సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పర్మార్ పింకేశ్ కుమార్, సుహాసినితో కలిసి వర్షకాలంధ్యానం లక్ష్యంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 –23 వానకాలం సీజన్లో 1,11, 932 మెట్రిక్ టన్నుల దిగుమతి అయిందని, మిగిలిన 3600, మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం వెంటనే పెట్టాలని ఆదేశించారు, జిల్లాలో,రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రతిరోజు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిని ఏం రోజా రాణి, సివిల్ సప్లై డిఎం ప్రసాద్,బెలదే వెంకన్న, జయ హరి, రామ్ శ్రీధర్, శ్రీనివాస్,పెండ్లి దిలీప్ రెడ్డి, దేవ,తదితరులు పాల్గొన్నారు.




## టెండర్ దక్కించుకున్న గుత్తేదారులు బియ్యం రవాణాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య



వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 19 మేజర్ న్యూస్ (సూర్య): టెండర్ దక్కించుకున్న గుత్తేదారులు బియ్యం రవాణా లో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ షాపులకు, ప్రభుత్వ పాఠశాలలకు ,వసతి గృహాలు, అంగన్వాడి సెంటర్ కు బియ్యం రవాణాకు కు సంబంధించిన టెండర్ను గుత్తేదారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంకు సంబంధించి బియ్యం రవాణాకు సంబంధించి టెండర్లు వరంగల్ నుండి ముగ్గురు, నర్సంపేట, వర్ధన్నపేట ల నుండి ఒక్కరు చొప్పున టెండర్లు కోడ్ చేయగా అతి తక్కువ ధర పలికిన గుత్తేదారికి బియ్యం రవాణా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, రవాణా శాఖ అధికారి, విద్యాశాఖ సంబంధిత సివిల్ సప్లై అధికారులు గుత్తేదారులు పాల్గొన్నారు

## తెలంగాణ రెడ్డి బిడ్డ పత్రిక ఆధ్వర్యంలో విశ్వకవి శ్రీ యోగి వేమన జయంతోత్సవం



పరకాల, జనవరి 19, సూర్య న్యూస్: విశ్వదాభిరామ వినుర వేమ అనే మాట వినని తెలుగువారు ఉండరు. శ్రీ యోగి వేమన గారు ప్రజాకవి, సంఘసంస్కర్త. వానకు తడవని వారు, వేమన పద్యం రాని తెలుగువారు ఉండరని లోకోక్తి. అటువంటి మహనీ యుని జన్మదినమును తెలుగుప్రజలందరూ జ్ఞాపకం చేసుకొని, స్మరించుకునే విధంగా తెలంగాణ రెడ్డి బిడ్డ పత్రిక ప్రతి సంవత్సరం జనవరి 19 న ఆ మహనీయుని జన్మదినం జరుపుతుంది. పరకాల కల్యాణి ట్రేడర్స్ నందు శ్రీ యోగి వేమన జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగినది. రెడ్డి బిడ్డ పత్రిక ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రతినిధి కామిడీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ వేమన రెడ్డి గొప్ప కవి అని వారి జీవిత చరిత్ర అందరికీ స్ఫూర్తి అన్నారు. వారి పద్యాలు రాగ యుక్తంగా వుంటాయని మంచి సందేశం ఇవ్వడానికి దోహదం చేస్తాయని అన్నారు.రెడ్డి జే ఏ సి రాష్ట్ర కో ఆర్డినేటర్ మాడుగుల పాపి రెడ్డి మాట్లాడుతూ వేమన ఒక వ్యక్తి కాదు అని శక్తి అన్నారు.ఈ కార్యక్రమం లో పాడి ప్రతాప్ రెడ్డి, చల్ల ఇంద్రసేనారెడ్డి ఇంద్ర సేన రెడ్డి పాల్గొన్నారు.

# హరిత ప్రాంగణంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్

### కలెక్టరేట్ ప్రాంగణం చుట్టూ పది వేల మొక్కలను నాటే కార్యక్రమం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 19, మేజర్ న్యూస్: వివిధ రకాల మొక్కలతో హరిత ప్రాంగణంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ రూపుదిద్దుకుంటుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగ ణం చుట్టూ వివిధ రకాల పూల మొక్క లతో పాటు ఆకర్షణీయ మైన మొక్కలను ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నాటారు. మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రాంగణంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్ ప్రాంగ ణం చుట్టూ పది వేల మొక్కలను నాటి హరిత ప్రాంగణంగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణం లో అహ్లాదకరమైన వాతావరణం ఉంటే విధంగా వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందన్నారు. కలెక్టరేట్ ఆవరణ మొత్తం పచ్చదనంతో ప్రశాంత వాతావరణం ఉట్టిపడే విధంగా వేలాది మొక్కలను నాటినట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని నాటిన మొక్కల సంరక్షణ ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు ఎప్పుడు పచ్చదనంతో కళకళ



లాడే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్జి, ట్రైనీ కలెక్టర్ శ్రద్దా శుక్లా, డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి , ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## షాపుల ముందు అనాధికారికంగా వేసిన రేకులు, పందిర్లను, షెడ్లు, బోర్డులను వెంటనే తొలగించాలి

### పరకాల మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయస్వామి

పరకాల, జనవరి 19, సూర్య న్యూస్: షాపుల ముందు అనాధికారికంగా వేసిన రేకులు, షెడ్లు, పందిర్లను , బోర్డులను, వస్తువులను స్వచ్ఛందంగా వెంటనే తొలగించుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయస్వామి అన్నారు. మెయిన్ రోడ్డుపై వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు రేకుల షెడ్లు, పందిర్లను, బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు రావడంతో శుక్రవారం కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి రాజు, మున్సిపల్ అధికారులు కొన్ని షాపుల ముందు వేసిన రేకులను , బోర్డులను మున్సిపల్ సిబ్బందితో వాటిని తీసి వేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషాంజనేయ స్వామి మాట్లాడుతూ వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు రెండు రోజులలో వారి షాప్ ముందు వేసిన రేకులు, పందిర్లు, షెడ్లు, సామా






నులు స్వచ్ఛందంగా తొలగించాలని లేని యెడల మున్సిపల్ సిబ్బంది తో వాటిని తొలగించి పెనాల్టీ విధిస్తామని తెలిపారు. వ్యాపారస్తులు సహ కరించాలని కమిషనర్ శేషాంజనేయస్వామి అన్నారు.